www.sakshieducation.com

# సాంఘీక శాస్త్రం నమూనా ప్రశ్న పత్రం – II SET-II

## పేపర్ - I

## పార్ట్ ఎ & బి

**X class**

సమయం: **2:45** గం।।లు గరిష్ఠ మార్కులు: 40

సాధారణ సూచనలు:

(I) ఈ ప్రశ్నాపత్రంలో మూడు **(i, ii, & iii)** సెక్షన్‌లున్నాయి.

(II) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(III) సెక్షన్ –**iii** లో అంతర్గత వెసలుబాటు కలదు.

(IV) మీ కివ్వబడిన 2.45 ని।। సమయంలో 15ని।। సమయం ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కెటాయించబడింది.

### పార్ట్ – A (Max. Marks: 35)

విభాగం – **I** **7 × 1 = 7**

సూచనలు:

(I) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(II) ప్రతి ప్రశ్నకు 1 మార్కు

(III) సమాధానము 1 లేదా 2 వాక్యాలలో వ్రాయుము

1 రెండవ ప్రపంచ యుద్దానికి గల ఏవేని రెండు కారణాలు వ్రాయుము

2. ఐక్యరాజ్యసమితి యొక్క ఏవేని రెండు ఉద్దేశ్యాలు వ్రాయుము

3. భారత జాతీయ సైన్యం లోని సైనికులు ఎవరు?

క్రింది ఇవ్వబడిన పట్టికను పరిశీలించి 4 నుండి 7 ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము



4. భారత రాజ్యాంగము ఎప్పటినుండి అమలులో ఉంది?
5. ఏఏ సంవత్సరాలలో భారత రాజ్యాంగానికి ప్రధాన సవరణలు చేశారు.
6. 1970లలో భారత రాజ్యాంగ ప్రవేశికలో చేర్చిన పదాలు ఏవి?
7. 2013 వరకు రాజ్యాంగానికి చేసిన సవరణలు ఎన్ని

## విభాగం – II

**6 × 2 = 12**

**సూచనలు:**

**(I)** అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

**(II)** ప్రతి ప్రశ్నకు 2 మార్కు

**(III)** సమాధానము 4 లేదా 5 వాక్యాలలో వ్రాయుము

8 దురహంకార పూరిత జాతీయ వాదమును వివరింపుము

9. ఇటీవలికాలంలో భారతదేశం, చైనా మధ్య సంబధాలు సరిగా లేవు విదేశీ సంబంధాలు మెరుగు పరచడానికి కొన్ని సలహాలు వ్రాయండి.

10. కొన్ని ప్రాంతాలలో పెద్ద ఆనకట్టల నిర్మాణానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారు? ఎందుకు?

11. క్రింది పటమును పరిశీలించి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.




నాటోకూటమిలో సభ్యత్వం గల ఏవేని రెండు దేశాల పేర్లు వ్రాయుము.

నాటోకూటమికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుదేశాల కుదుర్చుకున్న ఒప్పందం ఏమిటి?

12. అనేక ముఖ్యమైన సామాజిక ఉద్యమాల్లో సైతం మహిళలు ముందున్నారు. సామాజిక ఉద్యమాల్లో మహిళ పాత్రను విరించుము.

13. మతతత్వానికి వ్యతిరేకంగా కరపత్రాన్ని తయారుచేయుము.

## విభాగం – III **4 × 4 = 16**

**సూచనలు:**

**(I)** అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

**(II)** ప్రతి ప్రశ్నకు 4 మార్కు

**(III)** సమాధానము 8 లేదా 10 వాక్యాలలో వ్రాయుము

**(IV)** ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసలు బాటు కలదు. ఏదేని ఒక దానిని ఎన్నుకొని సమాధానము వ్రాయుము.

14. ప్రపంచ రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థపై ప్రపంచ యుద్ధాల ప్రభావం ఏమిటి?

లేదా

అత్యవసర పరిస్థితి కాలం నాటి పరిస్థితులను వర్ణించుము

15. క్రింది పేరాగ్రాఫ్‌ను చదవండి.

నాజీ జర్మనీలో అల్పసంఖ్యాక యూదులను అణిచివేసిన విషాద అనుభవం రాజ్యాంగ నిర్మాతలను లోచింపచేసింది. అల్పసంఖ్యాక వర్గాలకు ప్రత్యేక రక్షణ కల్పించి అధిక సంఖ్యాకులు తమను అంచుకు నెట్టేశారన్న భావన కలగకుండా చెయ్యాలని వాళ్లు నిర్ణయించారు.

పైదానిని నీవు సమర్థిస్తావా? నీ అభిప్రాయమును వ్రాయుము

లేదా

గత కొద్ది దశాబ్దాలలో వాణిజ్య రైతులు, గనులత్వకం, సంస్థలు, ఆనకట్టల పథకాల వంటి వాటినుంచి గిరిజనులు, నిర్వాసితులైన ప్రజలు ముప్పును ఎదుర్కొంటున్నారు. ఖనిజాలు, అరుదైన మొక్కలు, ప్రాణులు, నీళ్ల వంటి విలువైన వనరులను పెద్ద పెద్ద కంపెనీలు గ్రామీణ ప్రాంతాల్లో కనుక్కొవటంతో తరతరాలుగా ఉంటున్న ప్రాంతాల నుంచి గిరిజనులు, రైతులు తొలగింపబడుతున్నారు. దీంతో ప్రజలు కొత్త ప్రాంతాలలో చెల్లాచెదురై పోతున్నారు, గిరిజన సంస్కృతి విధ్వంసమవుతోంది.

16. క్రింది ఇవ్వబడిన ప్రాంతాలను ప్రపంచ పటంలో గుర్తించుము గుర్తించుము

ఎ. 1. ఇండోనేషియా 2. నైజీరియా

3. రెండవ ప్రపంచ యుద్ధంలో బాంబుదాడిలో ధ్వంసమైన దేశం 4. మాస్కో

(లేదా)

బి. 1. లండన్ 2. ఇటలీ

3. ... రాజధాని 4. ఆస్ట్రియా

www.sakshieducation.com

www.sakshieducation.com

17. క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి అణ్వాయుధాల నిల్వ గురించి ఒక పేరాగ్రాఫ్‌ను వ్రాయుము.




*Graph 1 : US and USSR nuclear stockpiles*

లేదా

క్రింది పట్టికను పరిశీలించండి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తంసాగు విస్తీర్ణం గురించి విశ్లేషణాత్మకంగా ఒక పేరాగ్రాఫ్ వ్రాయుము.

మొత్తం సాగు విస్తీర్ణం – మిలియన్ హెక్టార్‌లలో

| ప్రాంతం | 1955-56 | 2006-07 | పెరుగుదల |
|---|---|---|---|
| ఆంధ్రప్రాంతం | 4.2 | 5.3 | 20% |
| తెలంగాణ | 4.8 | 5 | 5% |

## పార్ట్ – B

సమయం: 30 ని మార్కులు: 05

**సూచనలు:**

**(I)** అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

**(II)** ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు

**(III)** ప్రతి ప్రశ్నకు నాలు **(A, B, C & D)** సమాధానాలు ఇవ్వబడినాయి సరియైన సమాధానాన్ని ఎన్నుకొని బ్రాకెట్లలో వ్రాయుము

1. క్రింది వాటిలో మొదటి ప్రపంచ యుద్ధంలో పాల్గొనని దేశం. ( )

   1. సెర్బియా 2. స్విట్జర్లాండ్ 3. ఫ్రాన్స్ 4.జర్మనీ

2. మార్చి విప్లవం యొక్క ప్రధాన డిమాండ్ ( )

   1. ఉద్యోగం 2. భూ సంస్కరణలు 3. సోషలిజం స్థాపన 4. రొట్టె మరియు శాంతి

3. మార్షల్ ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యము ( )

   1. జర్మనీ మరియు జపాన్‌లకు ఆర్థిక సహాయము 2. బ్రిటన్ కు సైన్యాన్ని పంపించుట
   3. కమ్యూనిస్ట్ దేశాలకు ఆర్థిక సహాయము 4. ఆఫ్రికా దేశాలకు ఆర్థిక సహాయము

4. చైనాలో యుద్ధ ప్రభువులు అనగా ( )

1. ప్రాంతీయ మిలటరీ శక్తి 2. ప్రాంతీయ భూస్వాములు

3. ప్రాంతీయ రాజులు 4. సోవియటోలు

5. నైజీరియా దేశపు ప్రధాన వనరు ( )

1. వరి 2. పత్తి 3. రబ్బరు 4. చమురు

6. సామాజిక మార్పుకు దోహదం చేసే అంశాలు రాజ్యాంగంలో చాలా ఉన్నాయి. దానికి ఒక ఉదాహరణ ( )

1. అంటరానితనం నిర్మూలన 2. ఓటుహక్కు 3. ప్రాథమిక విధులు 4. సమాఖ్యావాదము

7. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ నివేదిక రాష్ట్రాలను దీని ఆధారంగా ఏర్పరచింది. ( )

1. మతసూత్రాలు 2. భాషా సూత్రాలు 3. ఆర్థిక సూత్రాలు 4. ఎ మరియు బి

8. మొదటి పంచవర్షప్రణాళిక ప్రాధాన్యత నిచ్చిన రంగం ( )

1. వ్యవసాయం 2. పరిశ్రమలు 3. పేదరికం 4. అక్షరాస్యత

9. టెలికం విప్లవం ను భారతదేశంలో ఆరంభించిన వారు ( )

1. జవహర్‌లాల్ నెహ్రూ 2. ఇందిరాగాంధీ 3. రాజీవ్ గాంధీ 4. నరేంద్రమోదీ

10. భారత, చైనా దేశాల మధ్య సరిహద్దు రేఖ ( )

1. గ్రీన్‌చ్ రేఖ 2. రాడ్ క్లేఫ్ రేఖ 3. డ్యూరాండ్ రేఖ 4. మక్‌మోహన్ రేఖ

www.sakshieducation.com